# ప్రజల మనిషి..పజ్జన్న

పద్మారావు గౌడ్ మెజార్టీతో గెలవడం ఖాయం

- కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజలకు చేసిందేమీ లేదు
- ఎన్నికల ప్రచారంలో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

మారేడ్‌పల్లి, మే 1:పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బుధవారం సనత్‌నగర్ నియోజకవర్గంలోని మోండా డివిజన్‌లో సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆచరణలో సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి 5 నెలలు కావస్తున్నా అమలుకు నోచుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. దళితబంధు, బీసీబంధు, మైనార్టీబంధు తదితర కార్యక్రమాల ద్వారా వర్గాల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును మరిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్మస్, రంజాన్ పండుగలను నిర్వహించలేదని ఎద్దేవా చేశారు. అనంతరం బీఆర్‌ఎస్ అభ్యర్థి టి. పద్మారావు గౌడ్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోస ం కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు నాగులు, తలసాని స్కైలాబ్ యాదవ్, తలసాని ధర్మేందర్ యాదవ్, రాములు, మహేష్ యాదవ్, మహేష్, ప్రమోద్ అమర్, జయరాజ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ ఎంపీని గెలిపిస్తే మరింత అభివృద్ధి

బేగంపేట్: బీఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ హైదరాబాద్ నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని రాంగోపాల్‌పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు ఆంజనేయులు, గణేష్, కిశోర్‌కుమార్, జనార్దన్, లావణ్య, ఝాన్సీ ,చందుచారి పాల్గొన్నారు.


మోండా మార్కెట్ రోడ్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి టి. పద్మారావు, ఎమ్మెల్యే తలసాని, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, తదితరులు


ఎన్నికల ప్రచారంలో భాగంగా కారు గుర్తుకు ఓటు వేయాలని వృద్ధురాలిని కోరుతున్న ఎంపీ అభ్యర్థి టి. పద్మారావు, చిత్రంలో తలసాని


ఆదయ్యనగర్ బస్తీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న అభ్యర్థి టి. పద్మారావు, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్..


మోండా డివిజన్ బండిమెట్‌లో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అభ్యర్థి టి. పద్మారావు, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు


బేగంపేట: రాంగోపాల్‌పేట్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

### డీపీఓ శ్రీనాథ్


అడ్డగుట్టలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న జీహెచ్‌ఎమ్‌సీ యూసీడీ డీపీఓ శ్రీనాథ్

అడ్డగుట్ట, మే 1 : ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జీహెచ్ఎంసీ యూసీడీ డీపీఓ శ్రీనాథ్ సూచించారు. ఈ మేరకు బుధవారం అడ్డగుట్టలోని పలు బస్తీలలో ఇంటింటికీ తిరుగుతూ ఓటు హక్కు వినియోగంతో పాటు అంగవైకల్యం కలిగిన వారి కోసం ఎలక్షన్ కమిషన్ ప్రవేశపెట్టిన సాక్షం యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీపీఓ శ్రీనాథ్ మాట్లాడుతూ.. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అంతేకాకుండా ఎలక్షన్ కమిషన్ అంగవైకల్యం కలిగి ఉన్న వారి కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన సాక్షం యాప్‌ను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు వేయడానికి పోలింగ్ స్టేషన్‌కు రాలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు ఈ యాప్‌లో వారి వివరాలు నమోదు చేసుకొని వారికి కావాల్సిన రిక్వెస్ట్ పెట్టాలని తెలిపారు.



### పారిశుద్ధ్య సిబ్బందికి సన్మానం

ఎస్ఆర్‌నగర్ రాయల సేవా సమితి ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ బీకేగూడ వార్డు కార్యాలయంలో మేడే సందర్భంగా సమితి అధ్యక్షుడు ఆర్.సి.కుమార్ జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాబాద్ శ్రీనివాస్‌రావు, పి,కుమార్, చంటి రాజు, మున్సిపల్ సిబ్బంది రాజు, ఆకుల సత్యనారాయణ, శివకుమార్ పాల్గొన్నారు.- అమీర్‌పేట్


**బీఆర్‌ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానం:** కంటోన్మెంట్ రెండో వార్డు పరిధిలోని మైనార్టీ నేతలు బుధవారం బోయిన్‌పల్లి కార్యాలయంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి నివేదిత గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి,మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. - కంటోన్మెంట్

## నివేదితను..భారీ మెజార్టీతో గెలిపించుకుందాం


ఐదో వార్డులోని రవి సొసైటీ కాలనీలో బీఆర్‌ఎస్ అభ్యర్థి జి. నివేదితకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మారేడ్‌పల్లి, మే 1: కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి జి. నివేదితకు మద్దతుగా బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు రావుల సతీష్ ఆధ్వర్యంలో బుధవారం ఐదో వార్డులోని పీఅండ్‌టీ కాలనీ, రవి సొసైటీ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ.. కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రజలే స్వచ్ఛందంగా ముందుకొచ్చి కారు గుర్తుకు ఓటు వేస్తామని చెబుతున్నారని తెలిపారు. కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్, నాగరాజు, నరేష్, నవీన్, మన్యం, జిత్తు, రాజశేఖర్, శాంతి, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.




### తార్నాక డివిజన్‌లో దానం నాగేందర్ ప్రచారం

పార్లమెంట్ ఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా తార్నాక డివిజన్ మాణికేశ్వరీనగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తుందనే సంకేతముందన్నారు. ఈ దఫా కాంగ్రెస్ వెంటే ప్రజలు నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత తదితరులు పాల్గొన్నారు. - ఉస్మానియా యూనివర్సిటీ

## ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం


సికింద్రాబాద్: సవరాలబస్తీలో ఎంపీ అభ్యర్థి పద్మారావుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ హేమ తదితరులు


మెట్టుగూడలో పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ రాసూరి సునీతా రమేష్, పార్టీ నాయకులు


ఆజాద్ చంద్రశేఖర్‌నగర్‌లో ప్రజలను ఓటు అభ్యర్థిస్తున్న అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్


బౌద్ధనగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ కంది శైలజ


బన్సీలాల్‌పేట: బీఆర్‌ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్‌కు మద్దతుగా..కార్పొరేటర్ హేమలత


టి.పద్మారావు గౌడ్‌కు మద్దతుగా బోయిగూడ సున్నంబట్టి బస్తీలో..





### కంటోన్మెంట్‌ను అన్ని రంగాల్లో..

# అభివృద్ధి చేస్తా

### బీఆర్‌ఎస్ అభ్యర్థి నివేదిత

కంటోన్మెంట్ మూడో వార్డు అన్నానగర్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ అభ్యర్థి జి. నివేదిత స్థానిక మహిళలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థి నివేదితకు మహిళలందరూ నీరాజనాలు పలికారు. అనంతరం అభ్యర్థి నివేదిత మాట్లాడుతూ..మాజీ సీఎం కేసీఆర్ తనను ఆశీర్వదించి మీ ముందుకు బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను పంపించారని, ప్రజలందరూ ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కంటోన్మెంట్‌ను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యురాలు అనితా ప్రభాకర్, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. - కంటోన్మెంట్, మే 1:

# కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా

ఎమ్మెల్యే మర్రి, ఎంపీ అభ్యర్థి రాగిడి

కంటోన్మెంట్/ఉస్మానియా యూనివర్సిటీ, మే 1: కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా వారికి అండగా నిలుస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మేడే వేడుకలు కంటోన్మెంట్ వ్యాప్తంగా కార్మికులు ఘనంగా నిర్వహించారు. కంటోన్మెంట్‌లోని మోండా డివిజన్, కార్ఖానా, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి, తిరుమలగిరి, బొల్లారంలలో కార్మికులు మేడేను సంబురంగా జరుపుకున్నారు. ఈ క్రమంలో మేడేను పురస్కరించుకుని బోయిన్‌పల్లి క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి నివేదితతో కలిసి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, వారి సంక్షేమానికి కృషి చేస్తానని చెప్పారు. అదే విధంగా బోయిన్‌పల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కార్మిక జెండాను కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి నివేదిత, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి ఎగురవేశారు. దీంతో పాటు బోయిన్‌పల్లి క్యాంపు కార్యాలయంలోనే కార్మిక జెండాను కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నేతలు, నర్సింహారావు, శ్రీనివాస్, భుజేందర్‌రెడ్డి, విజయ్, మధు, ఆరీఫ్, రాజు, బాల్‌రాజ్, ఆశ్వక్, శ్రీధర్, నవీన్, ప్రవీణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో..**

మే 1: అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని తార్నాక డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. కార్మికులు, శ్రామికులతో కలిసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్మికులను ఆత్మీయంగా పలకరించి, శాలువాలతో సత్కరించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, టీటీయూసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్, నాయకులు చల్లా లక్ష్మారెడ్డి, మోతె నవీన్‌రెడ్డి, అశోక్, కిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బోయిన్‌పల్లి క్యాంపు కార్యాలయం ఆవరణలో కార్మిక జెండాను ఎగురవేస్తున్న మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిలు


బోయిన్‌పల్లి చౌరస్తాలోబీఆర్‌ఎస్ అభ్యర్థి నివేదిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డిలు


తార్నాకలో జెండా ఆవిష్కరిస్తున్న డిప్యూటీ మేయర్


బొల్లారం కంటోన్మెంట్ పార్కులో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్ వాకర్స్‌ను కలిసి,రానున్న ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బొల్లారం,మే 1:

మేడే వేడుకల సందర్భంగా సీతాఫల్‌మండిలో జెండా ఆవిష్కరిస్తున్న ఆటో యూనియన్ నాయకుడు మహమ్మద్ ఉమర్‌ఖాన్ తదితరులు - సికింద్రాబాద్



## యువకుడి అదృశ్యం


మహ్మద్ సమీర్

ఉస్మానియా యూనివర్సిటీ: వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడు అదృశ్యమైన ఘటన చోటు చేసుకుంది. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం వారాసిగూడలోని షాబాజ్‌గూడలో నివాసముండే మహ్మద్ సమీర్ (23) చిలుకలగూడలోని డెనిమ్ జీన్స్ షోరూంలో పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి తనకు ఎవరో ఫోన్ చేస్తున్నారని చెప్పి వెళ్లిపోయాడు. ఎంతకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కంగారుపడిన సమీర్ తండ్రి కలీం ఫోన్ చేయగా, ఫోన్ లిఫ్ట్ చేయలేదు. దాంతో స్నేహితులు, బంధువులను వాకబు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. సమీర్‌తో పనిచేసే వారితో మాట్లాడగా అతడికి రెండు రోజుల నుంచి ఏవో బెదిరింపు ఫోన్లు వస్తున్నాయని చెప్పాడని తెలిపారు. దీంతో కలీం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నైపుణ్యాలు పెంపొందించేందుకు..

అబిడ్స్ : విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే కోర్సులను తెలంగాణ ఉన్నత విద్యా మండలి రూపకల్పన చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి పేర్కొన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించిన సర్దార్ పటేల్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ఇం డస్ట్రియల్‌కు సం బంధించిన కోర్సులను కూడా రూపకల్పన చేశామన్నారు.

**IN THE COURT OF THE HON'BLE XII ADDITIONAL CHIEF JUDGE: CITY CIVIL COURT, AT: SECUNDERABAD**
**O.S.No. 31 OF 2024**

Between:
**Smt. Susanne Sujatha Edwards** & others ...Plaintiffs
**AND**
**The Tahasildar / MRO, Secunderabad and another** ...Defendants
To,
**All Concerned ...Defendant No.2**
This is to inform that the above named Plaintiffs have filed suit for Declaration for declaring them as legal heirs of **Late K.L. KANTHAIAH** and **Late INDIRA KANTHIAH,** the case is posted on **13-06-2024**. If anybody having any objections, they are hereby directed to appear before the above mentioned court on the above said date at 10.30.A.M. either in person or through an Advocate, if failed to appear before the court, the matter will be decided as per law.
**// By the Order of the Court //**
**M/s.K.RANJIT KUMAR,** Advocate, Office at Flat No.101, Vijaya Mani Sai Arcade, H.No.81-369/370/346, Shivaji Nagar, Secunderabad-03.